the timbaktu collective

life, we celebrate you

## టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 36 పుటలు : 24 జూలై - ఆగస్టు 2026



చిగురు

ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
8374843284





కె. దీక్ష , ఆరో తరగతి

## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :











ముద్రణ: బి.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.



ఈ.భారతి, రొప్పాల, వాలంటీర్

## సంపాదకీయం

### స్వేచ్ఛకు బాధ్యతే అందం!

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు మన చరిత్రలో ఎంతో గొప్ప రోజు. మనకు ఎన్నో హక్కులు, స్వేచ్ఛలు లభించాయి. అయితే "నాకు స్వేచ్ఛ ఉంది కాబట్టి నాకు నచ్చినట్లు చేస్తాను" అనుకోవడం నిజమైన స్వేచ్ఛ కాదు.

మన స్వేచ్ఛతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలి. పాఠశాలలో నియమాలు పాటించడం, తల్లిదండ్రులు--పెద్దలను గౌరవించడం, తోటి పిల్లలతో స్నేహంగా ఉండడం, ప్రకృతిని ప్రేమించడం, పాఠశాల మరియు దేశ సంపదను కాపాడడం---ఇవన్నీ బాధ్యతగల పౌరుల లక్షణాలు.

స్వేచ్ఛను బాధ్యతతో ఉపయోగిస్తే మనలో నిజాయితీ, క్రమశిక్షణ, సహకారం పెరుగుతాయి. మనం మంచి విద్యార్థులుగానే కాకుండా రేపటి మంచి పౌరులుగా ఎదుగుతాం. కానీ స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తే గొడవలు, అన్యాయం, చట్టాల ఉల్లంఘనలు పెరిగి దేశ అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది.

అందుకే చిన్నారులారా! మన స్వేచ్ఛ మనకే కాదు---మన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు కలిగించేలా ఉండాలి. హక్కులతో పాటు బాధ్యతలను గుర్తుంచుకుందాం. నిజాయితీగా, క్రమశిక్షణతో, బాధ్యతగా నడుచుకుందాం.

స్వేచ్ఛకు బాధ్యత తోడైతేనే... మన దేశ భవిష్యత్తు మరింత అందంగా ఉంటుంది!

**కృతజ్ఞతలతో...**

**మీ సంపాదక బృందం.**

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**

the timbaktu collective

life, we celebrate you

# ఇది నా పుస్తకం

నా పేరు:........................................

తరగతి:........................................

బాలల సంఘం:................................

గ్రామం:......................................

మండలం:....................................





ఎం షర్మిల, ఒంటికొండ
నెమలి బాలల సంఘం

## ఇందులో


1. గుణింతాలతో కథ : శివ కల ....................05
2. సూక్తులు - పొడుపు కథలు,సామెతలు.......06
3. మేము రాసిన కథ: జీవించిన చెట్టు ...... ...07
4. గేయాలు.........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!.....................09

6. బాలసాహిత్యం.....................................10
7. జనరల్ నాలెడ్జ్ ....................................11
8. పిల్లల కథలు.......................................12
9. చిన్న విత్తనాలు ...................................14
10. పాట- ఉందోలేదో స్వర్గం ......................15




ఎం నేహా, ఐదవ తరగతి
గుట్టూరు, మదర్ థెరీసా బాలల సంఘం



హెచ్. విష్ణువర్ధన్ ,8వ తరగతి
మునిమడుగు ,
సింహం బాలల సంఘం





11. కథకు బొమ్మ:రంగుల దుకాణం .............16
12. ఊహావిహారం ...............................17
13. ఇంగ్లీష్-తెలుగు కథ..........................18
14. లాజికల్ రీజనింగ్.............................19
15. ఇంగ్లీష్ - వింగ్లీష్.....మన ఇల్లు............20

16. నేను గీసిన చిత్రం.............................21
17. నేను గీసిన చిత్రం.............................22
18. సోమరిపోతు ..................................23
19. నాయకత్వం ...................................24






సి.కె.నవ్య శ్రీ, ఆరవ తరగతి
మునిమడుగు,
సింహం బాలల సంఘం

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

ర — వి ______
ర — థం ______
ర — సం ______
ర — ణం ______
ర — ంగు ______

క — ల ______
క — థ ______
క — రం ______
క — వి ______

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

చలి చరణం

చలం చదువు

తల తరము





# శివ కల

అనగనగా ఒకఊరు . ఆ ఊరిలో బడి భవనం కూడా లేకపోవడంతో బాలలు శాంతమైన ఒక రావి తరువు నీడలోనే చదువుకునేవారు. అదే ఊరిలో 'శివ' అనే ఒక పేద బాలుడు ఉండేవాడు.

శివకి చదువుకోవాలనే కోరిక చాలా ఉండేది. కానీ, చదువుల కోసం తగినంత ధనం లేదు.

శివ నిరాశపడలేదు. ఉదయమే లేచి అందరికంటే ముందే పొలం పనులకు పోయి, అరకొర ధనంతో తన చదువును కొనసాగింపు చేశాడు.

తోటి బాలలు, ఊరిలో కొందరు "ఈ పేదవాడికి చదువు ఎందుకు? వృథా !" అని హేళన చేశారు. కానీ శివ ఆ మాటలను వినిపించుకోకుండా మరింత సమయం కేటాయించి రేయిలో కూడా దీపం వెలుగులో చదువుకునేవాడు.

శివ చేసే సాధన టీచర్ గమనించి అతనికి చదువుల కోసం సహాయం చేశారు.

కొడుకు కలను, సాధనను చూసిన వారి పిత కూడా ధనం దాచుకుని, శివ విదేశాలలో చదువుకోవడానికి ధనం పంపించాడు.

విదేశాలకు పోయి శివ నూతన సాంకేతికతను తెలుసుకొని కొంత కాలానికి మంచి ఇంజనీరుగా తిరిగి తన సొంత ఊరికి చేరాడు.

తను సంపాదించిన ధనంతో ఊరిలో అధునాతనమైన పాఠశాలను ఉచితముగా ఉండేలాగ చేశాడు.

రచన : కె.స్వప్న , 7వ తరగతి ,
రామ చిలుక బాలల సంఘం ,
వి.జి.పాల్యం.

1) వల్లంత ముళ్ళు – వాసన చూస్తే గుమగుమ.

2) 8 ఎముకలు తట్టెడు పేగులు.

3) నోరు లేకపోయినా కరిచేవి

4) ఈ జంతువు తన పిల్లలను తింటుంది.

5) పొట్టలో వేలు నెత్తిమీద రాయి?

6) వందమంది అన్నదమ్ములకు ఒకటే మొలతాడు?

7) తోకతో తాగే పిట్ట ఏమిటి?

8) మనం చిన్నగా మాట్లాడితే అది పెద్దగా మాట్లాడుతుంది ఏమిటి అది .

9) అది వర్షం పడినప్పుడు మాత్రం నల్లగా ఉంటాయి మిగతా సమయంలో తెల్లగా ఉంటాయి ఏమిటి?

10) అమ్మ కడుపున పుట్టాను, అంతా నల్లగా ఉన్నాను. నీచే దెబ్బలు తిన్నాను. నిలువుగా ఎండిపోయాను. నిప్పుల గుండం తొక్కను గుప్పెడు బూడిద అయ్యాను?

11) అడవిలో పుట్టాను, మేదరింట్లో మెలిగాను, వంటి నిండా గాయాలు, కడుపు నుండే గేయాలు?

12) మాటలు రాని పిల్లవాడు కుర్రో మర్రో అని అరిచాడు?

డీ. రాధికా, వేణు, దివ్య శ్రీ, హేమలత, నందిని

---

1)గులాబీ , 2)మంచం, 3) చెప్పులు , 4) చీమ 5) ఉంగరం ,6) చీపురు
7) దీపం 8)మైకు 9) మబ్బులు 10) పిడక 11) మురళి 12) సెల్ ఫోన్

## రైల్వే స్టేషన్ల పేర్లలోని పదాల అర్థాలు















సేకరణ: గుణ
చిగురు డ్రైవర్



# జీవించిన చెట్టు

ఒక అందమైన అడవిలో రెండు చెట్లు ఉండేవి. మొదటి చెట్టు చాలా మంచిది.

తన తియ్యని పండ్లను పక్షులకు, ఉడుతలకు, కోతులకు, అడవిలోని అన్ని జీవులకు ఆనందంగా పంచేది.

కానీ రెండో చెట్టు మాత్రం చాలా స్వార్థపరుడు. "నా పండ్లు నావే!" అని ఎవరికీ ఏమీ ఇవ్వకుండా ఉండేది.

రోజులు గడిచాయి... సంవత్సరాలు గడిచాయి...

ఇతరులతో పంచుకుంటూ జీవించిన మొదటి చెట్టు మరింత పచ్చగా, దట్టంగా పెరిగింది. దాని కొమ్మలన్నీ రుచికరమైన పండ్లతో నిండిపోయాయి.



పక్షుల కిలకిలారావాలతో అది ఎప్పుడూ సందడిగా ఉండేది.



స్వార్థపూరితమైన రెండో చెట్టు మాత్రం క్రమంగా ఆకులన్నీ కోల్పోయింది. బలహీనంగా, ఒంటరిగా మారిపోయింది. అప్పుడు అది తన తప్పు తెలుసుకుంది.

"నేను పంచుకోలేదు... అందుకే ఇలా అయ్యాను!" అని బాధపడింది.

ఆ రోజు నుంచే అది మారిపోయింది. తన పండ్లను అందరితో ప్రేమగా పంచుకోవడం మొదలుపెట్టింది.

పక్షులు, జంతువులు మళ్లీ దాని దగ్గరకు రావడం ప్రారంభించాయి.



కొద్ది రోజుల్లోనే ఆ చెట్టు కూడా పచ్చగా, దట్టంగా, ఆరోగ్యంగా పెరిగింది.

అడవిలో అందరికీ ఇష్టమైన చెట్టుగా మారింది.

పంచుకుంటే ప్రేమ పెరుగుతుంది... కలిసి ఉంటే ఎదుగుదల కలుగుతుంది.

రచన: పుష్ప, 6 వ తరగతి,
శాంతి బాలల సంఘం,
ఆర్.లోచెర్ల, రొద్దం.




కింది గేయాలను అభినయంతోటి బాగా పాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!

గేయం

# గాలిపటం

గాలిపటం నా గాలిపటం
ఆకాశాన గాలిపటం

ఎంత చిన్నది గాలిపటం
అటూ ఇటూ ఊగుతూ గాలిపటం

మెలికలు తిరిగే గాలిపటం
పల్టీలు కొట్టే గాలిపటం

రివ్వున ఎగిరే గాలిపటం
చెట్టుకు చిక్కిన గాలిపటం

గాలిపటం నా గాలిపటం
చెట్టుకు చిక్కిన గాలిపటం

రచన : టి.వి. రామకృష్ణ,
ఉపాధ్యాయులు, నెల్లూరు.

పాటను వినడాని
ఈ QRకోడ్
గూగుల్లో స్కాన్
చేయండి.



# మొహరం

వచ్చిందోయ్ వచ్చింది -2
మొహరం పండుగ వచ్చింది

తెచ్చిందోయ్.. తెచ్చింది - 2
ఆనందాలను తెచ్చింది

వెలిగిందోయ్.. వెలిగింది - 2
బగబగ గుండం వెలిగింది

తొలగిందోయ్ తొలగింది - 2
చీకటి మొత్తం తొలగింది

మోగిందోయ్ మోగింది -2
డప్పులశబ్దం మోగింది

ఆడామొయ్ ఆడాము -2
డాన్సులు బాగా ఆడాము-2

మొలచిందోయ్ మొలచింది-2
స్నేహభావం మొలచింది

మిగిలిందోయ్ మిగిలింది -2
సంతోషం మిగిలింది

రచన: జి. కీర్తన రెడ్డి, 9వ తరగతి.
ప్రసన్నాయపేట గ్రామం, మందారం బాలల సంఘం.

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!



# పదవినోదం



| | | | | |
|---|---|---|---|---|
| 1 ప | | 2 క | ■ | 3 గొ |
| | ■ | 4 మ | | |
| 5 క | 6 పి | | ■ | |
| ■ | | ■ | 7 మే | ■ |
| 8 ఆ | | | | ■ |

**ఆధారాలు**

**అడ్డము:**

1. పాఠశాలకు పంపాలంటే ఇది కావాలి
4. ____కాజా తడబడింది.
5. బ్రాహ్మణులు తలలో కట్టుకునేది గజిబిజి అయింది.
8. కష్టాలు ప్రమాదాలు లాంటివి.

**నిలువు:**

1. చెత్తను ఊడ్చేది
2. మన జాతీయ పుష్పం వచ్చే విధంగా అమ్మాయి పేరు
3. స్నేహితులు అన్నదమ్ముల మధ్య వచ్చేది
6. మరల తరువాత
7.. కీడుకు వ్యతిరేకం

రచన: అలివేలమ్మ, చిగురు .

## పద్యం - భావం

పరుల మోసపుచ్చ భావింపకూడదు
తనదు మేలుగోరి తిరుగవలయు
నొరులు కీడు చేసిన నోర్చుకోవలయురా
విశ్వదాభిరామ వినుర వేమ!

### సరళమైన భావం

ఎవరినీ మోసం చేయాలని అనుకోకూడదు. ఎల్లప్పుడూ మంచి పనులే చేయాలి. ఇతరులు మనకు హాని చేసినా, కోపపడకుండా ఓపికగా ఉండాలి.

### కింది వాక్యాల ఆధారంగా ఖాళీలను పూరించండి.

1) దేవుని పై ఉండేది...............క్తి.
2) కొందరికి జీవితంపై గలిగేది...............క్తి.
3) పార్వతి దేవి మనకి ఇచ్చేది...............క్తి.
4) ఉపాయముకి మరో పదం...............క్తి.
5) చెడు ఆలోచనలకు మరో పదం...............క్తి.
6) బుద్ధి బలానికి మరో పేరు...............క్తి.
7) మాటకు మరియొక పదం...............క్తి.
8) ఆహ్లాదకరమైన ఆప్యాయత...............క్తి




పై ఫాజిల్ "మ "అక్షరంతో వచ్చే పదాలచే ఆధారాల సహాయంతో పూరించండి.

1.గౌరవం లాంటిది , 2.స్త్రీ మరోలా , 3.రోడ్డు మీద వచ్చేది, 4.మచ్చ, 5.మేఘాలు , 6.మర్చిపోవడం , 7.మానవుడు, 8.మది

## గేయం



### కొబ్బరి చెట్టు

చెట్టు చెట్టు కొబ్బరి చెట్టు,
చల్లని నీడనిచ్చే మంచి చెట్టు.

నేను నీకు నీళ్లు పోస్తా,
మంచి ఎరువులు కూడా వేస్తా.

పచ్చగా నువ్వు పెరగాలి,
పర్యావరణానికి మేలు చేయాలి.

కొబ్బరికాయలు మాకు ఇస్తావు,
తియ్యని నీళ్లు తాగనిస్తావు.

ఆరోగ్యం, ఆనందం అందిస్తావు,
అందరం నిన్ను ప్రేమిస్తాము.

1) కింది వాటిలో ఒకే సమూహానికి చెందని దానిని గుర్తించండి.
(A) నోట్ బుక్ (B) పెన్సిల్ (C) పెన్ (D) పెన్ పెన్సిల్

2) ఒక స్కూల్లో 800 మంది పిల్లలు ఉంటే 3 స్కూల్లో ఎంతమంది పిల్లలు ఉంటారు
(A)5000 (B) 3000 ( C) 2400 (D) ఏవికాదు

(3) ఒక పిల్లవాడు రోజుకు రెండు లీటర్లు నీళ్లు తాగితే 4 రోజులకు ఎన్ని లీటర్లు నీళ్లు తాగుతాడు.
(A) 10 లీటర్లు (B) 8 లీటర్లు (C) 7 లీటర్లు (D) 9లీటర్ల

4) 13, 26, 39, ________ సిరీస్ ను పూర్తి చేయండి.

5) కింది వాటిలో గుండె లేని జీవి ఏది.
A) జెల్లీ ఫిష్ B) హిప్పోపొటామస్ C) పాము D) చేప

6) మన శరీరంలో ఎన్ని ఎముకలు ఉంటాయి?
A) 700 B) 360 C) 209 D) 206

7) 7 రోజులను ఒక వారం, మరి 15 రోజులను ఏమంటారు.
A) అర్ధవారం B) పక్షం C) మాసం D) నెల

8) కింది వాటిలోకి సమూహానికి చెందన దానిని గుర్తించండి.
A) కన్ను B) ముక్కు C) చెయ్యి D) ఎముకలు

9) రోజు 24 గంటలు, మరి 3 రోజులకు ఎన్ని గంటలు____
A) 3 B) 21 C) 22 D) 32

10) గుండెను తలలో ఉంచుకున్న జీవి ఏది.
A) చేప B) కప్ప C) రొయ్య D) ఎలుక.

రచన: మిథున్, 9క్లాస్,
అంబేద్కర్ బాలల సంఘం, సికేపల్లి.

---

## తెలుసుకుందాం ..

జనరల్ నాలెడ్జ్

1) ప్రపంచంలో అత్యంత ధనవంతుడు ఎవరు?
Who is the richest person in the world?

2) పరీక్షలను ఎవరు కనిపెట్టారు?
Who invented exawms?

3) వందేమాతరం గీతాన్ని ఎవరు రచించారు?
Who wrote the song "Vande Mataram"?

4) భారతదేశంలో మధ్యాహ్న భోజన పథకం మొదట ఎప్పుడు, ఎక్కడ ప్రారంభమైంది?
When and where did the Mid-Day Meal Scheme first start in India?

5) కణ సిద్ధాంతాన్ని ఎవరు కనిపెట్టారు?
Who invented the Cell Theory?

6) ఏ విప్లవాన్ని “విప్లవాల తల్లి” అని పిలుస్తారు?
Which revolution is called the "Mother of Revolutions"?

7) భారతదేశంలో నోట్ల రద్దు ఎప్పుడు జరిగింది?
When did demonetization take place in India?

8) వ్యర్థాల నిర్వహణలో మూడు నియమాలు ఏమిటి?
What are the three Rules of waste management?

9) ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 థీమ్ ఏమిటి?
What is the theme of World Environment Day 2026?

రచయిత: అమరేంద్ర కిరణ్ ,9 వ తరగతి,
ఇస్లాపురం , మందారం బాలల సంఘం.

---

జవాబు: 1.ఎలాన్ మస్క్ Elon Musk 2. హెన్రీ ఫిషెల్ Henry Fischel 3. బంకిమ్ చంద్ర ఛటర్జీ Bankim Chandra Chatterjee 4.1925లో, తమిళనాడులోని చెన్నైలో 1925, in Chennai, Tamil Nadu 5. ష్లైడెన్ మరియు ష్వాన్ Schleiden and Schwann 6.ఫ్రెంచి విప్లవం The French Revolution 7. 8 నవంబర్ 2016 8th November 2016 8. తగ్గించు, తిరిగి వాడు, రీసైకిల్ చేయి (Reduce, Reuse, Recycle) 9.జవాబు: వాతావరణ చర్య (Climate Action)

the timbaktu collective
life, we celebrate you

# తల్లి ఎక్కడో పిల్ల అక్కడే



వేణు రవి బాగా కలిసి మెలసి ఉండేవాళ్ళు.ఒక రోజు ఇద్దరూ ఒక చెట్టు కింద ఆడుకుంటూ ఉన్నారు. అంతలో ఒక్కసారిగా పెద్ద గాలి వీచింది. చెట్టు కొమ్మలన్నీ అటూ ఇటూ ఊగసాగాయి.

ఆకులన్నీ టపటపా కొట్టుకోసాగాయి. అంతలో చెట్టు పైనుండి దభీమని ఏదో అక్కడి గడ్డికుప్ప మీద పడింది. 'ఏమిటబ్బా' అని దగ్గరికి పోయి చూశారు. చిన్న రామచిలుక పిల్ల.

రెక్కలు ఇంకా బలంగా రాలేదు. ఎగరలేక బాధగా కీసు కీసుమంటూ వుంది."అరే రామచిలుక... భలే ముద్దుగా ఉంది. తీసుకొనిపోయి పెంచుకుందామా" అన్నాడు వేణు.





"వద్దురా... మనం దూరమైతే మన అమ్మ ఎంత బాధ పడుతుందో, ఈ పిల్ల దూరమైతే వాళ్ల అమ్మ కూడా అంతే బాధపడుతుంది, తిరిగి గూటిలోనే పెట్టేద్దాం" అన్నాడు రవి.

వేణు 'సరే' అన్నాడు. గాలి తగ్గేవరకు ఇద్దరూ ఆగారు. గాలి తగ్గగానే వేణు చెట్టుపైకి ఎక్కాడు. ఒకచోట ఆకుల నడుమ రామచిలుక గూడు కనిపించింది. వెంటనే రవి చిలుక పిల్లని పైకి అందించాడు. వేణు దానిని నెమ్మదిగా గూటిలో పెట్టేశాడు.

"హమ్మయ్య... తల్లి పిల్లలను మరలా కలిపేశాం.ఇంక ఈ చిన్నపిల్లకు భయం లేదు" అనుకుంటూ సంబరంగా తిరిగి ఇంటికి బయలుదేరారు.



- డా॥ ఎం. హరికిషన్
9441032212

# మంచి స్నేహితులు



పచ్చని పల్లెటూరు 'సిరిపురం'లో ఆరుగురు చిచ్చరపిడుగులు ఉండేవారు. సంతోష్, చతుర్వేది, ఫణీందర్ రెడ్డి అనే ముగ్గురు అబ్బాయిలు... సిరి, లక్ష్మి, కుసుమ అనే ముగ్గురు అమ్మాయిలు. వీరంతా ప్రాణస్నేహితులు.
బడికి వెళ్లినా, ఆటలాడినా ఆ ఆరుగురూ ఎప్పుడూ ఒకే జట్టు!

వీరి స్నేహానికి ఒక మంచి అలవాటు ఉండేది. ప్రతి సంవత్సరం ఆగస్టు 8న బడి ఆవరణలో మొక్కలు నాటడం, "చెట్లను పెంచుదాం-ప్రకృతిని కాపాడుకుదాం" అని ఊరంతా పాటలు పాడుతూ ప్రచారం చేయడం వీరికి ఎంతో ఇష్టం.



ఒకరోజు వీరంతా బడి పిల్లలతో కలిసి ఒక పెద్ద అడవికి విహారయాత్ర (పిక్నిక్) వెళ్లారు. అక్కడ విరబూసిన పూలు,ఎగిరే సీతాకోకచిలుకలు చూసి పిల్లలంతా ఎంతో సంబరపడ్డారు. కానీ, వారితో ఉన్న గైడ్ మావయ్య మాత్రం దిగులుగా, "పిల్లలూ, ఒకప్పుడు ఇక్కడ ఎన్నో పక్షులు, జంతువులు ఉండేవి. ఇప్పుడు బాగా తగ్గిపోయాయి" అన్నాడు.

"అయ్యో! అవన్నీ ఏమైపోయాయి మావయ్య?" అని సంతోష్ ఆశ్చర్యంగా అడిగాడు.అప్పుడు లక్ష్మి కల్పించుకుని, "మనుషులు తమ అవసరాల కోసం చెట్లను నరికేస్తూ, అడవులను పాడుచేస్తున్నారు సంతోష్.
అందుకే మూగజీవాలకు ఇళ్లు లేకుండా పోతున్నాయి" అని చెప్పింది.

"మరి ఆకాశంలో ఎగిరే పిట్టలు ఎందుకు చనిపోతున్నాయి లక్ష్మి?" అని సిరి అడిగింది.దానికి కుసుమ బదులిస్తూ, "మనం ఇష్టం వచ్చినట్లు ప్లాస్టిక్ వాడి పడేయడం, నీటిని-గాలిని పాడు చేయడం, సెల్ టవర్ల వల్ల వచ్చే తరంగాల వల్ల చిన్ని పిట్టలు ప్రాణాలు కోల్పోతున్నాయి" అని వివరించింది.



స్నేహితుల మాటలు విన్న ఫణీందర్ రెడ్డిలో ఒక మంచి ఆలోచన వచ్చింది. "మనం కేవలం దిగులుపడితే సరిపోదు దోస్తులు! మన ఊరి నుంచే మార్పు మొదలుపెడదాం. ఊరంతా తిరిగి ప్లాస్టిక్ వాడకం వద్దని చెప్దాం, బోలెడన్ని మొక్కలు నాటుదాం!" అని పిలుపునిచ్చాడు.

ఫణీందర్ మాటలకు మిగతా ఐదుగురు ఎంతో ఉత్సాహంగా "అలాగే చేద్దాం!" అని కేకేశారు. అందరూ ఒకరి చేతిలో ఒకరు చెయ్యేసి, ప్రకృతిని కాపాడతామని మాటిచ్చుకున్నారు. ఆ రోజు నుంచి ఆ ఆరుగురు నేస్తాలు కేవలం మంచి స్నేహితులుగానే కాకుండా, 'ప్రకృతి రక్షకులు'గా మారి ఊరికి తిరిగి వచ్చారు.



యు.కుసుమ, 8వ తరగతి
యం కొత్తపల్లి,తెలుగు తల్లి బాలల సంఘం

























రచన:శ్రీరంజని, శృతి టీం, టింబక్తు కలెక్టివ్.

# ఉందో లేదో స్వర్గం నా బాల్యం నాకిచ్చేయ్!

ఉందో లేదో స్వర్గం – నా పుణ్యం నాకిచ్చేయ్ –
సర్వస్వం నీకిస్తా – నా బాల్యం నాకిచ్చేయ్ – ॥

అమ్మ గుండెల్లో దూరి – ఆనందంతో తూగి –
ఆదమరచి నిదరోయే – ఆ సౌఖ్యం నాకిచ్చేయ్
॥ ఉందో ॥

కేరింతలతో కుదిపి – బుజ్జి బొంతలను తడిపి –
ఊయల కొలువును ఏలే – ఆ రాజరికం నాకిచ్చేయ్
॥ ఉందో లేదో ॥

చెత్తను వేసే బుట్ట – ఆట సామాను పుట్ట –
విరిగినవన్నీ నావే – నా మాన్యం నాకిచ్చేయ్
॥ ఉందో ॥

చూసినవన్నీ కోరుతూ – ఏడుస్తుంటే ఓ రాజా –
అమ్మ పెట్టిన తాయిలం – ఆ భాగ్యం నాకిచ్చేయ్
॥ ఉందో ॥

అమ్మ లాలనకు ముందు – బ్రహ్మ వేదాలు బందు –
ముక్తికేలనే ఓ మనసా – బాల్యం కోసం తపస్సు చేయ్
॥ ఉందో ॥



పాటను వినడాని ఈ QRకోడ్ గూగుల్లో స్కాన్ చేయండి.

రచన: తటవర్తి రాజగోపాల బాలకృష్ణ

కింది కథ చదివి, కథకు అనుగునంగా
మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

కథకు బొమ్మలు గీయండి.

# రంగులదుకాణం

ఒక రేయి  తేజకు నిదుర రాలేదు కిటికీ బయట చూడగ చందమామ  దుకాణం కనిపించింది.
“ఇది ఏ దుకాణం ?” అని తేజ అడిగాడు.
“ఈ రంగుల దుకాణంలో మంచి పనులు చేసిన బాలలకు రంగులు పంచబడను అని తెలియజేశాడు చందమామ.

తేజ ఒక నీలిరంగు తీసుకొనగా మరుసటి రోజు అతను తన తోటి బాలుడికి సహాయం చేశాడు. వెంటనే ఆ నీలి రంగు బంగారు వెలుగుల మెరిసింది.
మంచితనం రంగులకు కూడా అందం తేగలదు అని చందమామ తెలియచేసాడు ఆ రోజు నుంచి తేజ రోజు ఒక మంచి పని చేయసాగాడు.

రచన: అలివేలమ్మ



# అద్భుతమైన పుస్తకమా

అద్భుతమైన పుస్తకమా
జ్ఞానానిచ్చే నేస్తమా
చిన్నగా ఉంటావు
చేతిలో నిలుస్తావు
చిత్రాలెన్నో చూపిస్తావు
ఊహా శక్తిని పెంచుతావు
కొత్త విషయాలు నేర్పిస్తావు
మమ్మల్ని ఎంతో ప్రేమిస్తావు
మమ్మల్ని గొప్పవాళ్లను చేస్తావు
సంతోషంగా గర్విస్తావు
మంచి మాటలు చెప్తావు
చెడ్డ పనులు వద్దంటావు
మంచి కథలను చెప్తావు
మాకు నీతిని నేర్పిస్తావు
అద్భుతమైన పుస్తకమా
జ్ఞానానిచ్చే నేస్తమా

రచన: చి.కుందన శ్రీ
VII Class,
Aravinda Model School,
Mangalagiri.

# మొండినాణెం-తెలివైన కాగితం



ఒక రోజు పాఠశాలలో సైన్స్ టీచర్ పిల్లలందరినీ పిలిచి ఒక చిన్న కథ చెప్పడం ప్రారంభించారు. “ఒక ఇంట్లో ఒక గాజు గ్లాస్, ఒక కాగితపు అట్ట, ఒకచిన్న నాణెం ఉండేవి. ఒక రోజు కాగితపు అట్ట నాణెంతో ఇలా అంది...

కాగితం: “రా నాణెం! మనిద్దరం కలిసి ఒక ఆట ఆడుదాం.”

నాణెం: “సరే! కానీ నేను ఇప్పుడు విశ్రాంతిగా ఉన్నాను. ఎక్కడికీ వెళ్లను.” అని చెప్పి నాణెం కాగితంపై ప్రశాంతంగా కూర్చుంది.

అంతలో ఒక చురుకైన పిల్లవాడు వచ్చి కాగితాన్ని ఒక్కసారిగా వేగంగా పక్కకు లాగాడు. కాగితం మాత్రం వెంటనే జారిపోయింది. కానీ నాణెం మాత్రం వెంటనే కదలలేదు. అది ఉన్నచోటే ఉండాలని ప్రయత్నించింది. కింద గాజు గ్లాస్ ఉండటంతో నేరుగా అందులో టప్! అంటూ పడిపోయింది. అది చూసి పిల్లలందరూ ఆశ్చర్యపోయారు. అప్పుడు టీచర్ చిరునవ్వుతో చెప్పారు:

“పిల్లలూ! నాణెం మొండిగా ఉండలేదు. అది ప్రకృతి నియమాన్ని పాటించింది. విశ్రాంతిలో ఉన్న వస్తువు, ఎవరైనా బలంగా తోసే వరకు తన స్థితినే కొనసాగించాలని కోరుకుంటుంది.

దీనినే స్థిరత్వం (Inertia) అంటారు.”

అందరూ కలిసి అన్నారు:

“అంటే నాణెం కాగితంతో పాటు వెంటనే కదలలేదు కాబట్టి గ్లాస్‌లో పడిపోయిందా?”

అప్పుడు టీచర్ ఇలా సమాధానమిచ్చారు ఈ కథలో సైన్స్ కు సంబంధించిన న్యూటన్ మొదటి చలన సిద్ధాంతం చెప్పే అద్భుతమైన విషయం దాగి ఉంది.అదే విశ్రాంతిలో ఉన్న వస్తువు, దానిపై బాహ్య బలం పనిచేయనంత వరకు తన విశ్రాంతి స్థితినే కొనసాగించాలని ప్రయత్నిస్తుంది. దీనినే స్థిరత్వం (Inertia) అంటారు.

రచన: చిగురు .

## బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.



- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - - -

# ఒక సరదా పోరాటం! A fight to see!



మీరు ఎప్పుడైనా రామచిలకను చూశారా? ఒకసారి నేను రామచిలకల గుంపు ఒకదానితో ఒకటి గొడవపడటం చూశాను. ఆ కథ ఏంటో మీకు చెప్తాను వినండి!

Have you seen a parakeet? I once saw a pandemonium of parakeets in a fight with each other. Let me tell you their story.



ఒక పెద్ద మామిడి తోట ఉండేది. ఆ తోటలోని చెట్లన్నీ పండిన మామిడి పళ్లతో నిండిపోయి ఉన్నాయి. అక్కడ చాలా రామచిలకలు వేర్వేరు చెట్లపై నివసించేవి.

There was an orchard full of mango trees. The trees had ripe mangoes all over. The orchard had many parakeets living on different trees.

ఒకరోజు గాలివాన మొదలైంది. ఉరుములు, మెరుపులతో భారీగా వర్షం పడింది. హఠాత్తుగా చెట్లపై పిడుగు పడింది. దాంతో చెట్లు వెంటనే కాలిపోయాయి. ఎటు చూసినా నిప్పు, దట్టమైన పొగ! దాంతో పక్షులన్నీ భయంతో అరుస్తూ, కాలిపోతున్న చెట్ల నుండి బయటకు ఎగిరివచ్చాయి.

One day it was raining heavily with thunder and lightning. Suddenly lightning struck down the trees. It immediately burnt them down. There was fire and smoke everywhere. The birds panicked and screeched in fear. The birds came flying out of the burning trees.



ఆ తోట చివర ఒక ఎండిపోయిన కొబ్బరి చెట్టు ఉంది. భయపడిపోయిన చిలకల గుంపు ఆ ఒక్క కొబ్బరి చెట్టువైపే ఎగిరివచ్చింది. అక్కడ పెద్ద గందరగోళం మొదలైంది. చెట్టుపై కాస్త చోటు కోసం అవి గొడవపడటం మొదలు పెట్టాయి.

On the outskirts of the orchard, there was a dry coconut tree. A flock of these panicked parakeets flew towards the only coconut tree standing alone. It caused a lot of commotion. They were fighting to get a space on the tree.



ఆ కొబ్బరి చెట్టు కాండంలో కొన్ని తొర్రలు ఉన్నాయి.ఆ తొర్రలోకి వెళ్లడానికి చిలకలు ఒకదానితో ఒకటి పోట్లాడుకున్నాయి. అలా ఒక్కొక్కటిగా ఆ తొర్రకి వెళ్లడం మొదలుపెట్టాయి. చూస్తుండగానే ఆ చెట్టంతా అరిచే చిలకలతో నిండిపోయింది.

The tree had holes in its trunk. The birds fought with each other to get inside the hole. The birds started going inside the hollow trunk one by one. The tree started to get filled with loud parakeets.

చాలా కాలంగా ఒంటరిగా ఉన్న ఆ ఎండిపోయిన కొబ్బరి చెట్టును వేరెవరో కాదు... నేనే! ఇప్పుడు నాతో ఉండటానికి ఇన్ని కొత్త స్నేహితులు పోటీపడుతున్నారు. నమ్మలేకపోతున్నారా?

I am that dry coconut tree who was standing alone for so long! Now I have so many new friends fighting to be with me. Can you believe it?



మయన్
Mayan
Bengaluru

the timbaktu collective
life, we celebrate you

కింది లాజికల్ రీజనింగ్ చదివి, ఆలోచించి సరైన దానిని ఎంపిక చేద్దాం!
మీకు తెలియని వాటిని అడిగి తెలుసుకుందాం, అలానే వదిలేయకూడదు.



Logical Reasoning

# లాజికల్ రీజనింగ్

1) 1, 3, 5, 7____13, 17 సిరీస్‌ను పూర్తి చేయండి.

2) 9B, 6D,_____,1H సిరీస్ ను పూర్తి చేయండి

3) 6 ,16,20____34 సిరీస్ ను పూర్తి చేయండి.

4) జ జా జి ___ జు జూ పూర్తీ చేయండి..

5) ఒకే సమూహానికి చెందని దాన్ని గుర్తించండి.
అ) కబడి ఆ) కోకో
ఇ) హాకీ ఈ) బారకట్ట

6) ఒకే సమూహానికి చెందని దాన్ని గుర్తించండి.
అ) పులి ఆ) సింహం
ఇ) చిరుత ఈ) కోడి

7) 2, 4, 6, 8, _____, 12 సిరీస్‌ను పూర్తి చేయండి.

8) కింది వాటిలో భిన్నమైనదాన్ని గుర్తించండి.
అ) మామిడి ఆ) అరటి
ఇ) జామ ఈ) బంగాళాదుంప



వై. దీప్తి, 7 వ తరగతి ,
రామగిరి -1

9) కింది వాటిలో భిన్నమైనదాన్ని గుర్తించండి.
అ) ఆవు ఆ) మేక ఇ) గేదె ఈ) కాకి

10) కింది వాటిలో ఒకే సమూహానికి చెందనిది ఏది?
అ) క్రికెట్ ఆ) కబడ్డీ ఇ) కోకో ఈ) చెస్

11. కింది వాటిలో పక్షి ఏది?
అ) పావురం ఆ) కుక్క ఇ) పిల్లి ఈ) ఆవు

12. కింది వాటిలో జలచరం ఏది?
అ) చేప ఆ) గుర్రం ఇ) మేక ఈ) కోడి

13. సూర్యుడు : పగలు :: చంద్రుడు : ________

14. చెట్టు : పండు :: మొక్క : ________

15. పుస్తకం : చదవడం :: బంతి : ________

16. చెప్పు : కాలు :: టోపీ : ________

17. ఒక వారం = 7 రోజులు అయితే,
రెండు వారాలు = _____ రోజులు.

18. ఉదయం తర్వాత ఏ సమయం వస్తుంది?
అ) అర్ధరాత్రి ఆ) రాత్రి
ఇ) సాయంత్రం ఈ) మధ్యాహ్నం

రచన: బి.జోష్ణ , 5వ తరగతి ,
గాంధీజీ,బాలల సంఘం, కోగిర.



# ఇంగ్లీష్ నేర్చుకుందాం!

Learning English is Fun!

ఇంగ్లీష్ - వింగ్లీష్



## Our Small House

Our house is small, but it is very beautiful. It is near our school.

There are two rooms, a kitchen, and a bathroom in our house. We watch TV in the veranda.

I like to sit near the window and read storybooks. I also do my homework there.

There is a small garden near our house. It has many beautiful flowers and trees. I play with my friends in the garden. We also water the plants.

We can see colourful butterflies and little sparrows in the garden. I feel very happy when I see them.

Our house is small, but love makes it a beautiful home!



## Fill in the blanks



1. Our house is small, but it is very ________.
2. Our house is near our _____.
3. There are two rooms, a kitchen, and a _________.
4. We watch TV in the _____.
5. I like to read _________ near the window.
6. There is a small _________ near our house.
7. We also _______ the plants.
8. We can see colourful _____ in the garden.
9. We can see little _________ in the garden.
10. Love makes our house a beautiful _________.

రచన: చిగురు టీం.



వై. సాహితీ ప్రియ,7వ తరగతి
చెర్లోపల్లి గ్రామం, రామగిరి



యు ఐశ్వర్య, ఎనిమిదో తరగతి
దొడగట్ట,తెనాలి బాలల సంఘం



సాకేత్ కుమార్, 7వ తరగతి, బసంపల్లి
హనుమాన్ బాలల సంఘం



ఎల్. సింధు ప్రియా
9వ తరగతి
తేనెల బాల సంఘం
ఎర్రోనిపల్లి.



వై.శిరీష
9వ తరగతి
గొందిపల్లి.



జి.తేజ శ్రీ, 7 వ తరగతి
రొప్పాల, కుందేలు బాలల సంఘం.



కే.ప్రణతి
కంబాలపల్లి గ్రామం
రొద్దం మండలం
వీరేశలింగం బాలల సంఘం



పి.ధనంజేయ 7 వ తరగతి
తామర బాలల సంఘం,
న్యామద్దల, సి కే పల్లి



కాంక్షిత, 2 వ తరగతి
చెర్లపల్లి, రామగిరి మండలం



ఎ. అఖిల, 8వ తరగతి
రామగిరి -1



జె. శోభ, 6వ తరగతి
సింహం బాలల సంఘం,
చిన్న పల్లి.



బి. సురేంద్ర
4వ తరగతి, చిలుక బాలల సంఘం



వై.ప్రకృతి, 4 వ తరగతి, చెర్లోపల్లి.



హెచ్. యోగేష్
పదవ తరగతి



వై. ప్రకృతి ఎస్.మేఘన, ఎస్.భవ్య శ్రీ,
3 వ తరగతి, చెర్లోపల్లి



బి.సల బాయ్, జి పి తాండ, ఆరవ తరగతి
సి.కే.పల్లి మండలం, పాలపుంత బాలల సంఘం



ప్రజ్వల్ కుమార్
7వ తరగతి, చెర్లోపల్లి



హెచ్ విష్ణువర్ధన్, 8వ తరగతి
మునిమడుగు, సింహం బాలల సంఘం



ఎం స్నేహలత
ఏడవ తరగతి
పి కొత్తపల్లి
వీరనారి బాలల సంఘం



ఎం ప్రవీణ్ కుమార్ ,8వ తరగతి
బ్రాహ్మణపల్లి ,అడవి తల్లి బాలల సంఘం



ఈ.అవంతిక, ఐదవ తరగతి
స్వేచ్ఛ బాలల సంఘం, హనుమంపల్లి



ఎం.షర్మిల, నెమలి బాలల సంఘం
ఒంటి కొండ, తొమ్మిదవ తరగతి



ఎం.అరవింద్
ఆరో తరగతి
కోనాపురం,
నెహ్రూ బాలాల సంఘం



డి. ప్రణవి, ఏడవ తరగతి
చిరుత బాలల సంఘం
చిన్న మొగలాయిపల్లి.



# సోమరిపోతు అన్నదమ్ములు

అనగనగా ఒక అందమైన పల్లెటూరు. ఆ ఊరిలో నవీన్, ప్రవీణ్ అనే ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారు. వాళ్ళిద్దరూ ఉదయం లేచినప్పటి నుండి సాయంత్రం వరకు ఎలాంటి పనీ చేయకుండా, ఉత్తిత్తినే ఆడుకుంటూ సోమరిపోతుల్లా కాలం గడిపేవారు.

వాళ్ళ నాన్న రోజు రాత్రింబవళ్ళు కష్టపడి పొలంలో పనిచేసేవాడు. ఒక రోజు ఎండ తీవ్రతకి నాన్నకి కళ్ళు తిరిగి పొలంలోనే పడిపోయాడు. ఆ దారిలో వెళ్తున్న నవీన్, ప్రవీణ్ నాన్నను చూసి కూడా పట్టించుకోకుండా, "మనకెందుకులే" అని ఆడుకోవడానికి వెళ్ళిపోయారు.

పొదల్లోంచి ఇదంతా గమనించిన ఊరి బడిపంతులు గారు వెంటనే పరుగెత్తుకెళ్ళి, నాన్నకి నీళ్ళు ఇచ్చి ఉపశమనం కలిగించారు. తర్వాత ఆయన పిల్లల అమ్మ దగ్గరకు వెళ్ళి, " నీ పిల్లలు సోమరితనంతో బాధ్యత లేకుండా పెరుగుతున్నారు. నాన్న కష్టంలో ఉంటే చూసి కూడా వెళ్ళిపోయారు. వీళ్ళకు సరైన చదువు, సంస్కారం నేర్పకపోతే వీళ్ళ జీవితం పాడైపోతుంది" అని చెప్పి, నాన్నను ఆసుపత్రికి తీసుకెళ్లారు. సాయంత్రానికి ఆకలేసి ఇంటికి వచ్చిన నవీన్, ప్రవీణ్‌లకి ఇంట్లో అమ్మ, నాన్న కనిపంచలేదు. కేవలం పక్క ఇంట్లోని నానమ్మ మాత్రమే ఉంది.



బామ్మ వాళ్ళద్దరినీ దగ్గరకు పిలిచి, "పిల్లలూ! మీరు చేసే సోమరితనం వల్ల, బాధ్యతలేనితనం వల్ల ఈ రోజు నాన్న ఆసుపత్రి పాలయ్యారు. ఉచితంగా ఏదీ రాదు, కష్టపడితేనే ఫలితం ఉంటుంది. చదువుకుంటేనే మంచి చెడు తెలుస్తాయి" అని ప్రేమగా నచ్చజెప్పింది.

మర్నాడు ఉదయమే బామ్మ వాళ్ళిద్దరినీ ఊరి బడికి తీసుకెళ్ళి చేర్పించింది. బడిలో పంతులుగారు వారికి అక్షరాలతో పాటుగా "కష్టం విలువ", "పెద్దలను గౌరవించడం", మరియు "సోమరితనం వల్ల కలిగే నష్టాల" గురించి రోజూ కథల రూపంలో వివరించారు.



బడికి వెళ్ళడం మొదలుపెట్టాక నవీన్, ప్రవీణ్ లలో గొప్ప మార్పు వచ్చింది. తమ తప్పును తెలుసుకుని పశ్చాత్తాపపడ్డారు. నాన్న ఆసుపత్రి నుండి ఇంటికి రాగానే క్షమాపణ అడిగారు. సోమరితనం వదిలేసి, ఉదయాన్నే బడికి వెళ్ళడం, సాయంత్రం ఇంటికి వచ్చి నాన్నకి చిన్న చిన్న పనుల్లో సాయపడటం నేర్చుకున్నారు.



ఎం ప్రవీణ్,6 తరగతి ,
నేలతల్లి బాలల సంఘం,నాగసముద్రం

# చిన్న వయసులోనే నాయకత్వం... ప్రజాస్వామ్యానికి తొలి అడుగు!



నాయకత్వం చిన్న వయసులోనే మొదలైతే ఎలా ఉంటుంది? మొగ్గ బాలల సమాఖ్య నాలుగు మండలాల నుంచి 32 మంది బాల నాయకులను ఒకచోట చేర్చి, బాలల సంక్షేమ సమస్యలపై పని చేస్తోంది.

చిగురు బృందం మద్దతుతో, వారు పిల్లల పత్రిక 'చిన్నారి నేస్తం' సంపాదక బృందంగా పనిచేస్తున్నారు. 140 గ్రామస్థాయి బాలలసంఘాలలో పిల్లలు తమ నాయకులను తామే ఎన్నుకున్నారు. తమను తాము నామినేట్ చేసుకుని, ఎందుకు నాయకత్వం వహించాలనుకుంటున్నారో చెప్పారు. పార్టీ చిహ్నాలను ఎంచుకుని, ప్రచారం చేసి, ఓటు వేశారు. ఆ తర్వాత బ్యాలెట్లను లెక్కించి, తమ ప్రతినిధులను ప్రకటించారు.

ఇలా పిల్లలు కేవలం నాయకులను ఎన్నుకోలేదు; ఓటు వేయడం,ప్రతినిధిని ఎన్నుకోవడం,ప్రజల మాట వినడం వంటి ప్రజాస్వామ్యాన్ని ప్రత్యక్షంగా అనుభవించారు.



ప్రతి సంఘం నుంచి ఒక బాలిక, ఒక బాలుడు ఎన్నికయ్యారు. తర్వాత వారు తమ సి.వై.ఆర్.సి.లలో సమావేశమై, ఫెడరేషన్ నాయకుల సమావేశానికి నలుగురు బాలికలను, నలుగురు బాలురను ఎన్నుకున్నారు. అక్కడ ఒక బాలికను, ఒక బాలుడిని కన్వీనర్లుగా ఎంపిక చేశారు.

కొత్త నాయకులు ప్రజల మాట వింటామని, వారికి ప్రాతినిధ్యం వహిస్తామని, బాధ్యతగా పనిచేస్తామని ప్రమాణం చేశారు.ఇప్పుడు వారు సమాజంలోని 5,000 మందికి పైగా పిల్లల గొంతుకలకు, ఆకాంక్షలకు ప్రతినిధులుగా నిలుస్తున్నారు.








పిల్లలు నిర్ణయాలలో భాగస్వాములైనప్పుడే ప్రజాస్వామ్యం వారికి అర్థమవుతుంది. ఈ రోజు వారు నేర్చుకునే ఈ చిన్న పాఠాలే రేపటి బాధ్యతగల పౌరులను తీర్చిదిద్దుతాయి.

– యామిని, చిగురు

చిరునామా : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
8374843284

Scan for more issues

మరిన్ని సంచికల కోసం స్కాన్ చేయండి.

the timbaktu collective
life, we celebrate you